**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 204 | సోమవారం, ఫిబ్రవరి 24, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## జనసేన శాసనసభాపక్ష సమావేశం నిర్వహించిన పవన్ కల్యాణ్

- రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- సభలో అనుసరించాల్సిన విధివిధానాలపై పవన్ సమావేశం
- హాజరైన జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీ శాసన సభాపక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాన్ని జనసేన ఎమ్మెల్యేలకు పవన్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. జనసేన శాసనసభాపక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల స్వాగతోపన్యాసం చేశారు. సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్, మంత్రి దుర్గేష్ చట్ట సభల్లో తమ అనుభవాలు పంచుకున్నారు




ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం..

## ఇంకా బయటపడని 8 మంది

- నిన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 14వ కి.మీ వద్ద ప్రమాదం
- కూలిన టన్నెల్ పైకప్పు... చిక్కుకుపోయిన 8 మంది
- ముమ్మరంగా సహాయక చర్యలు... అయినా కనిపించని పురోగతి
- ఆ ఎనిమిది ఇంకా సజీవంగానే ఉన్నారా? అంటూ సందేహాలు

## యాదాద్రిలో స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరించిన సీఎం రేవంత్

మహాపూర్ణాహుతిలో
సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు



## ప్రశాంతంగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష: ఏపీపీఎస్సీ

- నేడు ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష
- పరీక్ష వాయిదా వేయాలంటూ కొన్ని రోజులుగా అభ్యర్థుల ఆందోళనలు
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల వాయిదా వేయలేమని నిన్న ఏపీపీఎస్సీ స్పష్టీకరణ



ఏపీలో నేడు గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ, ఏపీపీఎస్సీ ఈ పరీక్ష నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ దశలో పరీక్ష వాయిదా వేయలేమని నిన్ననే స్పష్టం చేసింది. కాగా, నేడు పరీక్ష నిర్వహణపై ఏపీపీఎస్సీ స్పందించింది. రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని వెల్లడించింది. మెయిన్స్ కు 92,250 మంది అర్హత సాధిస్తే... వారిలో 86,459 మంది హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపింది. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్న వారిలో 92 శాతం మంది హాజరయ్యారని ఏపీపీఎస్సీ వివరించింది.




## కోహ్లీ 100 నాటౌట్.... పాక్ పై భారత్ చిరస్మరణీయ విజయం

- ఐసీసీ ఈవెంట్లలో పాక్ పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్
- ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో ఘనవిజయం
- 6 వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించిన టీమిండియా
- రాణించిన శ్రేయాస్, గిల్

## బానిస మనస్తత్వాలు

- కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారు: మోదీ
- కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుందని వెల్లడి



## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష
- రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలందరూ సభకు రావాలన్న స్పీకర్ అయ్యన్న
- ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని వెల్లడి



# కోహ్లీ 100 నాటౌట్

## పాక్‌పై భారత్ చిరస్మరణీయ విజయం

**ఐసీసీ ఈవెంట్లలో పాక్ పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్**

**ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో ఘనవిజయం**

**6 వికెట్ల తేడాతో పాక్ ను ఓడించిన టీమిండియా**

**111 బంతుల్లో 100 పరుగులు చేసిన కోహ్లీ**

**రాణించిన శ్రేయాస్ అయ్యర్, శుభ్ మన్ గిల్**



ఐసీసీ మేజర్ ఈవెంట్లలో పాకిస్థాన్ పై తన ఆధిపత్యాన్ని భారత్ మరోసారి ఘనంగా చాటుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-ఏలో నేడు జరిగిన లీగ్ మ్యాచ్ లో భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించిన వేళ... టీమిండియా 6 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది. దుబాయ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాక్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం, 242 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా సునాయాసంగా విజయాన్ని అందుకుంది. కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసింది. టీమిండియా ఇన్నింగ్స్ కు వెన్నెముకలా నిలిచిన కోహ్లీ 111 బంతుల్లో సరిగ్గా 100 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు ఉన్నాయి. విన్నింగ్ షాట్ ఫోర్ కొట్టిన కోహ్లీ అటు సెంచరీ పూర్తి చేసుకోవడమే కాకుండా, ఇటు జట్టుకు విజయాన్ని అందించాడు. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కాగా, పాకిస్థాన్ పై నాలుగోది. అంతకుముందు, కెప్టెన్ రోహిత్ శర్మ 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ తో 20 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 46, శ్రేయాస్ అయ్యర్ 56 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా 8 పరుగులకే వెనుదిరిగినా... అక్షర్ పటేల్ (3 నాటౌట్) తో కలిసి కోహ్లీ మిగతా పని పూర్తి చేశాడు. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్ 1, కుష్ దిల్ షా 1 వికెట్ తీశారు. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశలో టీమిండియాకు ఇది వరుసగా రెండో విజయం కాగా... పాకిస్థాన్ కు వరుసగా రెండో ఓటమి. ఈ ఓటమితో పాక్ సెమీస్ అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి. గ్రూప్-ఏలో తాను ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలతో టీమిండియా టాప్ లో ఉంది. పాక్ అట్టడుగున ఉంది. రెండో స్థానంలో న్యూజిలాండ్, మూడో స్థానంలో బంగ్లాదేశ్ ఉన్నాయి. టీమిండియా తన చివరి లీగ్ మ్యాచ్ ను న్యూజిలాండ్ తో మార్చి 2న ఆడనుంది.



## యాదాద్రిలో స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరించిన సీఎం రేవంత్

### మహాపూర్ణాహుతిలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు

యాదాద్రి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా పంచతుల బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు సీఎం రేవంత్. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం, ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దివ్య విమాన స్వర్ణ గోపుర ఆవిష్కరణకు సంబంధించి 'పంచ కుండాత్మక మహా కుంభాభిషేక సంప్రోక్షణ' మహోత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు.. మహాపూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు వెళ్లిన సీఎం.. మొదటగా గుట్టపైన ఉన్న యాగశాలకు చేరుకున్నారు. ఆలయ ఈవో, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఆలయ పరిసరాలు, అభివృద్ధి పనులు పర్యవేక్షించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఇంకా బయటపడని 8 మంది



నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనుల్లో నిన్న ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ లోని 14వ కిలోమీటరు వద్ద పైకప్పు కూలిపోవడంతో 8 మంది చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉండగా... వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సాయంత్రానికి కూడా, టన్నెల్ లో వారి పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. వారు సజీవంగానే ఉన్నారా? అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి. కాగా, టన్నెల్ లో 14వ కిలోమీటరు వద్ద 100 మీటర్ల మేర భారీగా బురద ఉన్నట్టు గుర్తించారు. టన్నెల్ లో బురదను దాటి వెళ్లేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫిషింగ్ బోటు, టైర్లు, చెక్కబల్లలు వేసి... వాటి మీదుగా బురదను దాటి వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 100 మీటర్ల మేర ఉన్న బురదను దాటి వెళితేనే ప్రమాద స్థలికి చేరుకుంటారు. ఇప్పటివరకు సొరంగ మార్గంలో 13.5వ కిలోమీటరు వరకు రెస్క్యూ టీమ్ లు వెళ్లగలిగాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు, బురద అడ్డంకిగా మారాయి.

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు... సీఎం రేవంత్ సమీక్ష**

హైదరాబాద్ : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఉన్నతాధికారులతో మాట్లాడారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు రెండోరోజు నిర్విరామంగా కొనసాగిన సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండీ పర్యవేక్షించారు. ఇండియన్ ఆర్మీతో పాటు ఇండియన్ నేవీ కూడా రంగంలోకి దిగాయి. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఏజెన్సీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. వాటర్ ఫ్లోటింగ్ సహాయక చర్యలకు ఆటంకంగా మారిందని, నిరంతరం నీటిని బయటకు తోడేయటంతో పాటు సొరంగంలోనికి ఆక్సిజన్ అందించే ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. టన్నెల్‌లో కూలిన మట్టి దిబ్బలను తొలగించి ప్రమాదం జరిగిన చోటికి చేరుకునే ప్రత్నామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

**టన్నెల్ ప్రమాదం.. వారి పరిస్థితి ఆశాజనకంగా లేదు: మంత్రి జూపల్లి**

నాగర్ కర్నూల్: ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి లోకో ట్రైన్‌లో టన్నెల్ లోకి వెళ్లిన మంత్రి.. దాదాపు ఐదు గంటల పాటు సొరంగంలోనే గడిపారు. స్వయంగా సహాయక చర్యల్లో పాలు పంచుకుని తిరిగి బయటికి వచ్చారు. ప్రమాద స్థలం దగ్గర నుంచి ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఇంటర్ కాం ఫోన్‌లో మంత్రి జూపల్లి మాట్లాడారు. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు లోపల జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును క్షేత్రస్థాయిలో జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఇంజనీరింగ్, సహాయక బృందాలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. బయట నుంచి ప్రమాదస్థలికి సొరంగంలో మధ్య దూరం 13.5 కి.మీ. సొరంగం నుంచి బయటకు వచ్చిన తర్వాత మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. 8 మంది కార్మికుల పరిస్థితి ఆశాజనకంగా లేదన్నారు. కార్మికుల ఆచూకీ లభ్యం కావడానికి మరో రెండు మూడు గంటల సమయం పడుతుందన్నారు.. "100 మిటర్లలోనే సమస్య ఉంది. నీరు, బురద ఎక్కువగా ఉంది. రాత్రి కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది" అని మంత్రి పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద 33 గంటలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రమాద స్థలానికి 50 మీటర్ల చేరువకు ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లగలిగాయి. 50 మీటర్లకు మించి ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది వెళ్లలేకపోతున్నాయి. భారీగా మట్టి, బురద పేరుకోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ప్రతికూల పరిస్థితులను అధిగమించే ప్రయత్నంలో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో నేవీ సిబ్బంది కూడా పాల్గొనున్నారు. రాత్రికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు నేవీ బృందం చేరుకోనున్నారు. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనుల్లో ఘోర ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. శనివారం ఉదయం సొరంగం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలడంలో 8 మంది లోపలే చిక్కుకుపోయారు. అందులో ఇద్దరు ఇంజనీర్లు, మరో ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. వారిని కాపాడేందుకు అధికారులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. కానీ బాధితులు సొరంగంలో 14 కిలోమీటర్ల లోపల శిథిలాలు, బురదలో చిక్కుకుపోవడంతో బయటికి తీసుకురావడం కష్టంగా మారింది.




## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు రేపు (ఫిబ్రవరి 24) తెరలేవనుంది. ఈ నేపథ్యంలో, అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే సందర్శకులను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించబోరని వెల్లడించారు. అసెంబ్లీ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పీకర్ అయ్యన్న పోలీసులను ఆదేశించారు. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ ను, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్ ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు నేడు పరిశీలించారు.

## బానిస మనస్తత్వాలు ::: కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్

మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు. మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుంటారని అన్నారు. విదేశీ మద్దతు ఉన్న కొందరు నేతలు హిందూ మతాన్ని వెక్కిరిస్తుంటారని, తప్పుబడుతుంటారని... దేశాన్ని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తుంటారని మోదీ ధ్వజమెత్తారు. ప్రజల మధ్య చీలికలు తీసుకురావడమే వారి పని... మన దేశాన్ని కుంగదీసేందుకు అనేక విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయంటే... ఇలాంటి వారు అండగా ఉండడం వల్లే అంటూ మోదీ విమర్శించారు. మహా కుంభమేళా వంటి భారీ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేయడంలో ఆశ్చర్యమేమీ లేదని... ఐక్యతా చిహ్నంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మోదీ వివరించారు. మధ్యప్రదేశ్ లోని భాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.



## అమెరికా నుంచి భారత్‌కు అక్రమ వలస దారులు

అమెరికాలో అక్రమ వలసదారుల డిపోర్టేషన్ కొనసాగుతుంది. ఇందులో భాగంగా అమెరికాలో అక్రమంగా ఉంటున్న 12మంది భారతీయుల్ని ట్రంప్ ప్రభుత్వం స్వదేశానికి తరలించినట్లు అధికారులు ప్రకటించారు. అమెరికాలో భారతీయ అక్రమ వలసదారులను ట్రంప్ యంత్రాంగం వెనక్కి పంపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికాలో 12మంది భారతీయుల్ని స్వదేశానికి పంపించింది. వారిని ఈ రోజు అమెరికా నుంచి ప్రత్యేక విమానంలో వలస దారుల్ని ఢిల్లీకి తీసుకువచ్చింది. వారిని పనామా నుంచి భారత్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అక్రమ వలసదారుల్లో పంజాబ్ వాసులు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.

## రాజలింగమూర్తి కేసులో ఏడుగురు అరెస్ట్.. నిందితుల్లో బీఆర్ఎస్ నాయకుడు!

భూపాలపల్లి: తెలంగాణలో సంచలనంగా మారిన భూపాలపల్లి రాజలింగమూర్తి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. తాజాగా ఈ కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక, అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ నేత హరిబాబు కూడా ఉన్నారు. ఆయనే ప్లాన్ చేసినట్టు పోలీసులు తెలిపారు. భూపాలపల్లి రాజలింగమూర్తి హత్య కేసుకు సంబంధించిన వివరాలను తాజాగా ఎస్పీ కిరణ్ ఖరే మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ..'రాజలింగమూర్తి హత్యకు భూ వివాదమే కారణం. సంజీవ్, రాజలింగమూర్తి మధ్య భూ వివాదం కొనసాగుతోంది. పక్కా ప్లాన్ ప్రకారమే హత్య చేశారు. కంట్లో కారం కొట్టి కత్తులతో పొడిచి హతమార్చారు. ఈ హత్యలో నలుగురు వ్యక్తులు నేరుగా పాల్గొన్నారు. మిగతా వాళ్లు వారితో టచ్‌లో ఉన్నారు. బీఆర్ఎస్ నాయకుడు హరిబాబు ఈ హత్యకు ప్లాన్ చేసినట్లు గుర్తించాం. ప్లాన్ ప్రకారం వరంగల్‌లోని కాశీబుగ్గలో హత్యకోసం కత్తులు, రాడ్లను దుండగులు కొనుగోలు చేశారు. ఇతర కోణాల్లో కూడా పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ హత్య కేసులో పాత్రధారులు, సూత్రదారులైన ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశాం. మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారు. ఆరు బృందాలతో కలిసి పోలీసులు వారి కోసం గాలింపు చర్యల్లో ఉన్నారు. త్వరగానే పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా.. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ముఖ్య అనుచరుడే కొత్త హరిబాబు. ఈ కేసులో %ూ%1 రేణిగుంట్ల సంజీవ్.. హత్యకు ముందు, తర్వాత హరిబాబుతో టచ్‌లో ఉన్నట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ హత్య కేసుతో సంబంధం ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ వెల్లడించారు.



## ముటుకూరు శ్రీ వెంకట కోటమాంబ గృహంలో దర్శనమిచ్చిన హరిహర బాల నాగేంద్రుడు

### అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి కార్యక్రమం





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 23, పల్నాడు జిల్లా, దుర్గి మండలం.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు వాసిగా శ్రీ వెంకట కోటమాంబ గృహంలో దర్శనమిచ్చి పూజలు అందుకుంటున్న శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి సన్నిధిలో భజనా కార్యక్రమాలు, గీతాలాపన జరిగాయి. నమ్మిన భక్తులను దుష్ట శక్తుల నుండి తూలనాడుతూ ఆదివారం సందర్భంగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చేందుకు దర్శనమివ్వడం జరిగిందని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం స్వామి వారి సన్నిధిలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం కావటం తో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, స్వామి వారి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది ఈ కార్యక్రమంలో పార్థసారథి, మహిళా భక్తులు, గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.



## లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 23:-(జనసముద్రం న్యూస్)

రాయచోటి పట్టణంలోని ఎస్పీ ఆఫీసు సమీపంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆదివారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి ప్రజలకు అనుకూలమైన ప్రాంతంలో లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ ఆసుపత్రి నందు ఎమర్జెన్సీ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, ఈఎన్ టి, క్రిటికల్ కేర్, తదితర వ్యాధులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా బీపీ, షుగర్, కంటి వ్యాధులకు సంబంధించి ఉచితంగా వైద్య సేవలు అందించడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. ఈ ఆసుపత్రి దిన దినాభివృద్ధి చెందాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు.



## అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్న పవన్ కళ్యాణ్



జనసముద్ర న్యూస్, ఫిబ్రవరి 23.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదివారం హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారని గంధం మల్లయ్య అన్నారు. వైద్యులు స్కానింగ్, తత్సంభంధిత పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు ఆయనకు పలు సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు అవసరం ఉంది, ఈ నెలాఖరున గానీ, మార్చి మొదటి వారంలో గాని మిగిలిన వైద్య పరీక్షలు చేయించుకుంటారని వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య తన ట్విట్టర్ లో తెలియజేశారు. ఈనెల 24వ తేదీన జరిగే అసెంబ్లీ సమావేశాలకు పవన్ కళ్యాణ్ హాజరవుతారని మల్లయ్య తెలిపారు.



## ఇంటింటా చెత్త సేకరణకు ప్రత్యేక డ్రైవ్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్ , ఫిబ్రవరి 23,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, ఎర్రంపేట గ్రామపంచాయతీలో రెండు రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి సేకరిస్తున్న చెత్తను అనగా తడి చెత్త, పొడి చెత్త గా వేరు వేరు గా చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందజేయవలసినదిగా ప్రతి ఇంటికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమంనకు డివిజనల్ పంచాయతీ అధికారి విస్తరణ అధికారి , ఎఫ్ టి సి నాగేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎర్రన్నాయుడు సేవలు చిరస్మరణీయం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.23.

టిడిపి కార్యాలయంలో ఎర్రన్నాయుడు68వ జయంతి వేడుకలు....చిత్రపటానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే రాము,టిడిపి నాయకులు ధైర్యం, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు.కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ టిడిపి నాయకులు స్వర్గీయ ఎర్రన్నాయుడు 68వ జయంతి వేడుకలనుగుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి నాయకులు ఎర్రన్నాయుడు చిత్రపటానికి నివాళులర్పించి... జోహార్ ఎర్రన్న అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. ఎర్రన్నాయుడు ఆదర్శాలు, పోరాట స్ఫూర్తి బీసీలతో పాటు బడుగు, బలహీన వర్గాల వారందరికీ వరమయ్యాయని కీర్తించారు. పేదల పెన్నిధిగా, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, పార్లమెంటులో ఆంధ్రుల గంభీర వాణిగా విరాజిల్లారని గుర్తు చేశారు.ఎర్రన్నాయుడు పేరు కుల, మత, వర్గ, ప్రాంతీయ రాజకీయాలకు అతీతమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉత్తరాంధ్ర ప్రజల మనసు గెలుచుకోవడంతో పాటు, పేదవారి గుండెల్లో ఎర్రన్నాయుడు నిలిచారని, పేదలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే రాము అన్నారు.గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల




రాంబాబు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు రెడ్డి షణ్ముఖ, వంగపండు ఆదినారాయణ, అడుసుమిల్లి శ్రీనివాస్, సింగవరపు ప్రభాకర్, గొర్రెల నరేంద్ర, అమర్ బాబు, పలువు టిడిపి నాయకులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అబ్బే... ఏం మారలేదు

**మీడియా అసెంబ్లీ పాసులపై వివక్షా ..?**

**కూటమి ప్రభుత్వంలో అసెంబ్లీ అధికారుల తీరు.. హ..హ..హ..**

**అప్పటికి ఇప్పటికి తీరు మార్చుకొని యంత్రాంగం..!**

**పాలకులే మారారు... అధికారులు ఏమీ మారలేదు**

**భజన చేసే వారికే అసెంబ్లీ మీడియా పాసులు అంట...?**

**పైనుండి వచ్చింది అంట లిస్ట్...ఆ పై వాళ్ళు ఎవరో..?**

**కళ్ళు నెత్తికెక్కినట్టుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు..**

మా తప్పేం లేదు, సమాచార, పౌర సంబంధాల తప్పిదమే... : అసెంబ్లీ సెక్రటరీ జనరల్

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 23, అమరావతి.రాజకీయ పార్టీలకు వివక్ష ఉండొచ్చు... కానీ ప్రభుత్వ పాలకులకు వివక్ష ఉండకూడదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిది కాదు. ప్రభుత్వం ఏదైనా అధికార యంత్రాంగం మాత్రం అందరివాడిలా ఉండాలి గానీ కొందరివారిలా ఉండగూడదు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అధికారుల తీరు చూస్తుంటే గత ప్రభుత్వంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరునే, నేటి ప్రభుత్వంలో వ్యవహరిస్తూ ప్రభుత్వ పాలనకు, అధికార యంత్రాంగానికి కళంకం తెచ్చే విధంగా ఉన్నది.గత ప్రభుత్వంలో వ్యతిరేకత వచ్చింది కాబట్టే కదా ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వారు అలా చేశారు కదా మేము అలాగే చేస్తాము అనే మూస ధోరణి తో వ్యవహరిస్తే ప్రజలకు వెగటు పుడుతుంది. ఇటీవల అధికార యంత్రాంగం సహకరించడం లేదని స్వయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. ఎప్పుడైనా ఎక్కడైనా పాలకులను బట్టి అధికారుల తీరు ఉంటుంది. పాలకులకు అనుగుణంగా అధికారులు తమ విధానాలను మార్చుకుంటూ ఉంటారు. కొంతమంది ఇష్టపడి పని చేస్తే మరికొంతమంది కష్టంగా అయినా పాలకుల మాట వింటూఉంటారు. ఇప్పుడు పాలకులే చెప్పారో... అధికారులే చేస్తున్నారో తెలియదు గానీ కూటమి ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటోంది. ఇప్పుడు మీడియా పై కూడా అదే వివక్ష మొదలైంది. టెక్నాలజీ వాడుకుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వాలని చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంలో 2019 లో ఉన్న లిస్ట్ కే అసెంబ్లీ మీడియా పాసులు ఇస్తున్నారంటే ఇదేమి చోద్యం అర్థం కావడంలేదు. అంటే అప్పుడు పనిచేసిన వారు మాత్రమే మీడియా నా...? అప్పుడు ఉన్న పత్రికలు నేడు మనుగడలో లేవు. మరి వారికెలా ఇస్తారు. కొన్ని చానల్స్ అప్పుడు ఉన్నాయి... ప్రస్తుతం ఇంకా ఎక్కువ అయ్యాయి. పాత లిస్టు ప్రకారమే ఇచ్చి వారికి మాత్రమే ఇవ్వండి. మిగతా వారికి ఇవ్వొద్దు అంటే గత టీడీపీ ప్రభుత్వంలో




ఉన్నవారికి మాత్రమే ఇప్పుడు అవకాశం ఉంటుందని చెప్పకనే చెబుతున్నారు. అంటే గత ప్రభుత్వంలో వైసిపి నేతలు విమర్శించినట్లు ఎల్లో మీడియా, మీరు మాట్లాడే బ్లూ మీడియా అంటూ విమర్శలు చేసుకుంటూ మీడియాను వర్గాలుగా విభజించారు. తద్వారా మీడియా యాజమాన్యాలను ఏమి చేయలేక సాధారణ జర్నలిస్టులపై వివక్ష చూపడం విడ్డూరం. గత వైసిపి ప్రభుత్వం మీడియా కు విలువ ఇవ్వలేదని అనేవారు. టీడీపీ ప్రభుత్వంలో మీడియా కు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తారని నానుడి ఉంది. ఇప్పుడు పాసుల విషయంలోనే గతమే మేలు అనేలా అనిపించుకుంటున్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటున్న కూటమి ప్రభుత్వానికి ఇటువంటి చర్యలు మంచిది కాదు.మీకైనా తెలుసా....ఆక్రిడిటేషన్ లేని వారికి, పత్రిక మనుగడలో లేనివాటికి మీడియా పాసులు ఎలా వస్తున్నాయి.? ఏ ప్రాతిపదికన ఇస్తున్నారో సమాచార శాఖ అధికారులకు, అసెంబ్లీ సెక్రటరీ లకు అవగాహన ఉండాలి. కానీ ఒకరిపై మరొకరు నెపం మోపుకుంటూ జర్నలిస్టులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం..? సెక్షన్ అధికారి ఎవరో అనామకులు ఇచ్చిన లిస్ట్ పెట్టుకుని వారికి మాత్రమే ఇస్తాము. మిగతా వారికి లేవు, ఇందులో మా ప్రమేయం ఏమీ లేదు, మేము ఏమి చేయలేము అంటే ఏమిటి ఉద్దేశ్యం. ఆ లిస్ట్ ఎక్కడ నుండి వచ్చిందో ఎవరికి తెలియదు. ఇదేమి విచిత్రమో... పాలకులే మారారు.. అధికారులు కాదుఅధికారులు సవ్యంగా పనిచేస్తే పాలకులకు మంచి పేరు వస్తుంది. ఎవరో చెప్పారని ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకుంటే ప్రభుత్వానికే చెడ్డపేరు. ప్రభుత్వాలు, పాలకులు ఎంతమంది మారినా జర్నలిస్టులకు ఒరిగే ప్రయోజనం ఏమీ ఉండదు. ప్రజా గొంతుక గా పనిచేయాల్సిన మీడియా పాలకుల చేతిలో భజన పరులుగా గుర్తింపు పొందాలని ఆరాటపడితే ఇటువంటి పరిస్థితులే ఎదురవుతాయని జర్నలిస్టులు ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి.మా తప్పేం లేదు, సమాచార, పౌర సంబంధాల అధికారుల తప్పిదమే... : అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పాసుల విషయంలో మా ప్రమేయం ఏమీ లేదు. సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు ఇచ్చిన లిస్ట్ ప్రకారమే పాసులు మంజూరు చేస్తున్నాం.. పైనుండి వచ్చిన ఆదేశాల మేరకే మేము పనిచేస్తాం అన్నారు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్. పాసుల విషయంలో జరిగిన వివక్షపై అడిగేందుకు వచ్చిన జర్నలిస్టులను కనీసం కలిసే అవకాశం ఇవ్వకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై మండిపడుతున్నారు. ఒక పత్రిక మనుగడలో లేదు ఐనా 14 పాసులు ఎలా మంజూరు చేస్తారని అడిగిన జర్నలిస్టులను ఉద్దేశించి అవన్నీ మీకు ఎందుకు..? మీకు పాసులు కావాలి. ఎవరెవరికి కావాలో లెటర్ ఇవ్వండి పరిశీలించి ఇస్తాము అంటూ సమాధానమిచ్చారు. ఇటువంటి ధోరణి తో కూటమి ప్రభుత్వంలో అధికారులు పనిచేస్తున్నారు.



## శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పేమ్మక చెన్నకేశవ రెడ్డి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 23 ( పామిడి )

పామిడి పట్టణం లో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవస్థానంలో పీసీర్ వీరాభిమాని నగేష్ యాదవ్ ఇరుముడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా వైస్సార్సీపీ ఆర్గనైజేషనల్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవ రెడ్డి, పామిడి టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, జంగాల కాసిం,ఎమ్మెర్ప్స్ ఓబులేసు, వాటర్ ప్లాంట్ సుధాకర్, కిరణ్, సోషల్ మీడియా పుల్ల సురేంద్ర ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్నారు.



## బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి లోకి లిస్టు అయిన వేగా జువెలరీస్ అండ్ డైమండ్స్

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 23. మహారాష్ట్రలోని ముంబాయి లో గల దళాల్ స్ట్రీట్ లో ఉన్న బాంబే స్టాక్ ఎక్స్ఛేంజిలో వేగ జువెలరీస్ అండ్ డైమండ్స్ స్టాక్ ఎక్స్ఛేంజిలో లిస్ట్ చేయబడినది. ఓపెనింగ్ కార్యక్రమం మేనేజింగ్ డైరెక్టర్ వనమా. నవీన్, వనమా. సుధాకర్, మేనేజింగ్ పార్టనర్స్ ఏచూరి. మణిదీప్, గొళ్ల. కళ్యాణ్ వీరు కలిసి షేర్ హోల్డర్స్, బంధుమిత్రులు, వేగా జ్యువలరీస్ కుటుంబ సభ్యులు అందరి సమక్షంలో బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ లోప్రారంభించడం జరిగినది. మేనేజింగ్ డైరెక్టర్స్ %ం% పార్ట్నర్స్ మాట్లాడుతూ దేశంలోనే 4,500 సంస్థలు స్టాక్ ఎక్స్చేంజ్ లో లిస్ట్ అయితే తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్ షాపులలో స్టాక్ ఎక్స్ఛేంజిలో రెండవ సంస్థ గా వేగా జువెలరీస్ %ం% డైమండ్స్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లోకి లిస్ట్ చేయబడినదని తెలిపారు మా సంస్థ నమ్మకము మరియు బాధ్యతతో నడుస్తూ మీ అందరి ఆదరాభిమానాలతో ఇంకా అంచెలంచెలుగా ఎదిగి అనేక బ్రాంచ్ లుగా ఓపెన్ చేసి దీనికోసం సహకరించిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

### ఎన్డీయే కూటమి హయాంలోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండు

### మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి కి వేసి గెలిపించాలి : పంగులూరి అంజయ్య

జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 23, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి.



ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి. అంజయ్య అన్నారు. ఆదివారం కారంపూడి మండలం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంగులూరి.అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటుపడుతూ పారిశ్రామికవేత్తల ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించేందుకు కృషి చేస్తూ ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులను వైన్ షాపులు ముందు విధులు నిర్వర్తించేలా చేసి ఉపాధ్యాయ ఉద్యోగ విధులను చులకన చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయ అధికారులను భాగస్వాములు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కలసికట్టుగా పనిచేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమ మద్దతు తెలపాలని పంగులూరి. అంజయ్య కోరారు.



## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడిని పరామర్శించిన ఎంపీ రఘువీర్ రెడ్డి..

దామరచర్ల మండలం.ఫిబ్రవరి 23.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మరియు నల్లగొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మొహమ్మద్ సద్దాం కి ప్రమాదవశాత్తు కాలుకి గాయం కావడం జరిగినది,విషయం తెలుసుకున్న నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి వారి స్వగృహానికి చేరుకొని యోగ క్షేమలు తెలుసుకొని వారిని పరామర్శించారు,అనంతరం వైద్యులు సూచించిన మందులు వాడి విశ్రాంతి తీసుకోని తొందరలోనే పార్టీ కార్య కలాపాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ తదితరులు ఉన్నారు.

# సిఎం చంద్రబాబు చొరవతో మిర్చి రైతులకు ఊరట : రొండి ఆంజినేయులు



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 23, వెల్దుర్తి మండలం.

మిర్చి రైతులకు న్యాయం చేయడమే, తమ ప్రభుత్వ ప్రాధాన్యంగా ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రం లోని అందరితోనూ చర్చించారు. క్వింటా మిర్చి ధర రూ.11,781 కంటే తగ్గితే కేంద్రం ద్వారా కొనుగోలు చేసే ఏర్పాట్లు చేశారు. గుంటూరు స్పైస్ పార్కులో సదుపాయాల కల్పన, మిర్చి యార్డులో ఎలక్ట్రానిక్ కాటాలు, ధర ప్రకటనలో పారదర్శకతకు చర్యలు తీసుకుంటామని సీఎం భరోసా ఇచ్చారని వెల్దుర్తి మండల యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు తెలియజేశారు.

# మామయ్య పార్టీలో ... మంచం కింద కామ్మయ్య

**- వ్యభిచారం చేస్తూ మంచం కింద పట్టుబడ్డ వైసీపీ నేత. గిరిజన కమీషన్ సభ్యుడిగా ఉన్న "శంకర్ నాయక్"**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 24 జన సముద్రం న్యూస్



విజయవాడలో స్పా సెంటర్లో అడ్డంగా దొరికిపోయిన శంకర్ నాయక్.గిరిజన కమిషన్ సభ్యుడుగా ఉన్న శంకర్ నాయక్.విట్టులు రైడ్ లో దొరికిన గిరిజన కమిషన్ సభ్యుడు "శంకర్ నాయక్".వైఎస్ఆర్సీపీ పార్టీలో కీలకంగా పని చేసిన గిరిజన కమిషన్ సభ్యుడు "శంకర్ నాయక్." అసలు విడియో మరొకటి ఉంది అంటు గుస గుసలు ...గిరిజన కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్ పదివిలో ఉంటూ ఇలాంటి విట్టుల దానిలో దొరకడం పై పలువురు అధికారులు,ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నాయకుడు గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శంకర నాయక్ (Gvs) విజయవాడలో మసాజ్ సెంటర్ లో వ్యభిచారం చేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. జగన్ రెడ్డి సీఎంగా పని చేసినప్పుడు శంకర్ నాయక్ ను రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు. తాజాగా శంకర్ నాయక్ ఇలా వ్యభిచారం కేసులో పట్టు పడటంతో ఇదా రాజకీయం అంటూ పలువురు ఆశ్చర్యపోతున్నారు. రాజకీయ నాయకుల పేరుతో సంఘ విద్రోహశక్తులు చేస్తున్న ఇలాంటి నేరాలు మరింత ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. శంకర నాయక్ స్పా సెంటర్లో పోలీసులకు అడ్డంగా దొరికిపోవడం తాజా ఉదాహరణగా చెబుతున్నారు. విజయవాడలో మసాజ్ సెంటర్ లో ఉత్తరాది యువతితో వ్యభిచారం చేస్తున్న సమయంలో పోలీసులు రావడంతో అత్యంత రహస్య ప్రదేశంలో దాక్కున్న వైసీపీ నాయకుడు శంకర్ ను అతి కష్టం మీద పోలీసులు పట్టుకున్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళితో కలసి పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

జనసముద్రం న్యూస్ చింతలపూడి ఏలూరు జిల్లా చింతలపూడిఫిబ్రవరి 23

చింతలపూడి ఆర్కే కళ్యాణ మండపంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎంపీ మహేష్ కుమార్.కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసిన ఎంపీ మహేష్ కుమార్.



# అనాధశవం కు మానవతా ఆర్థిక సహాయం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 23

లక్కిరెడ్డిపల్లి మండలం మర్రిచెట్టు లక్ష్మి నరసింహస్వామి ఆలయ బయట ప్రాంగణంలో ఉంటూ చుట్టుపక్కల వారి సహాయ సహకారాలతో జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఈ రోజు తీవ్ర అనారోగ్యం కారణంగా అనుకోకుండా శవమై కనిపించాడు.అతను అనాధ కావడం వలన అంత్యక్రియలకు కావలిసిన సహాయసహకారాలను మానవతా ఆర్థిక సహాయం అందించారు.. ఈ కార్యక్రమంలో మానవతా డైరెక్టర్ వేమిరెడ్డి రాజారెడ్డి, సెక్రటరీ ఆదిమూలం రామచంద్ర, సభ్యులు గడ్డం. ప్రభాకర్ రెడ్డి పోలీస్ శాఖ నుండి ఏ. యస్. ఐ.మస్తాన్ వలి వి. ఆర్. ఓ పుష్పరాజ్ పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ(రైతు భరోసా) మాటెత్తని కూటమి ప్రభుత్వం.

**కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ద్వారా ఇప్పటికే రెండు విడతలు అందించి చివరి విడతను ఈ నెల 24 న అందిస్తున్నా ..రాష్ట్ర ప్రభుత్వం ఒక్క విడతను విడుదల చేయకపోవడం ఏంటి?**

**కేంద్ర సాయం పోనూ, ఇక రైతుకు బాకీ పడ్డ రూ 14 వేలు పెట్టుబడి సాయాన్ని ఒకే కంతులోనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి...**

**పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరగా అందించి రైతులను ఆదుకోవాలి...**

**వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**




రాయచోటి ఫిబ్రవరి,23(జనసముద్రం న్యూస్)కష్టాలు,నష్టాలుతో ఇబ్బందులు పడుతున్న రైతన్నలకు పెట్టుబడిసాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరగా అందించి ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది మాసాలయిందని, ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పూర్తి కాగా మరో రెండు నెలల్లో రబీ సీజన్ పూర్తవుతుంద న్నారు. ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ అంటూ ఊదర గొట్టిన కూటమి నేతలు ఆ ఊసే ఎత్తడం లేదని ఆయన ధ్వజమెత్తారు.జగన్ హయాం లో కన్నా పెట్టుబడి సాయాన్ని అధికంగా అందిస్తామంటూ, ఏటా రూ 20 వేలు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామన్న ఎన్నికల హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విస్మరించారన్నారు.ఇప్పటికే పిఎం కిసాన్ క్రింద రెండు విడతల్లో రైతులకు రూ 4 వేలు సాయం అందించిన కేంద్ర ప్రభుత్వం చివరి విడతగా ఈ నెల 24 న మరో రూ 2 వేలును ఖాతాలకు జమ చేయనుందన్నారు. అయినా అన్నదాత సుఖీభవ పథకంపై ఒక్క విడతా కూడా నిధులు విడుదల చేయకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి ఆఖరిలోగా పెట్టుబడి సాయం రూ 20 వేలు ఇస్తామని ఇస్తామని కూటమి నేతలు చెప్పారని ,కేంద్ర ప్రభుత్వ సాయం రూ 6 వేలు పోనూ,ఇక రైతుకు బాకీపడ్డ రూ 14 వేలును ఏక కాలంలో,ఒకే విడతలో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జగన్ ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని 4 సంవత్సరాలు ఇస్తామని చెప్పి 5 సంవత్సరాలు ఇచ్చారని, మీరు 5 ఏళ్ళ పాటు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి, ఒక సంవత్సరం ఎగరకొట్టే కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోకపోగా కొండంత అండగా గత జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్ బి కె లను నిర్వీర్యం చేసారన్నారు.నాడు వైఎస్ జగన్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకుంటే,నేడు చంద్రబాబు ఉచిత పంటల బీమా ను ఎత్తివేసి ఎకరాకు రూ 615 చొప్పున ప్రీమియాన్ని రైతులపై భారం మోపారని ఆయన దుయ్యబట్టారు. వేరుశనగ పంట దెబ్బతిన్నా ఇన్ పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదన్నారు.కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1.45 లక్షల కోట్లు అప్పులు చేసినా రైతులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత జగన్ ప్రభుత్వంలో ప్రతి సీజన్ లో సాగు ప్రారంభానికి ముందే వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద సాయం అందించే వారని ఆయన గుర్తుచేశారు.ఏడాదికి కేంద్ర సాయం రూ 6 వేలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ 7500 జత చేసి రూ 13,500 అందించేదన్నారు.తొలివిడతగా మే నెలలో రూ 7500, ఖరీఫ్ చివరిలో రెండో విడతగా రూ 4 వేలు,రబీ ప్రారంభ సమయంలో మూడో విడతగా రూ 2 వేలు రైతులకు అందేదన్నారు.ఇలా గత ఐదేళ్లలో రాయచోటి నియోజక వర్గంలో రైతులకు రూ 274 కోట్లులబ్ది చేకూరిందన్నారు. రాయచోటి నియోజక వర్గంలోనే 2020-2021 సంవత్సరాలలో తుపాను ప్రభావంతో పంటలు నష్టపోతే, నష్ట పరిహార లబ్ది: రూ 50 కోట్లు, 2023లో కరవు వల్ల 14,853 ఎకరాలలో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నందుకు 10,454 మంది రైతులుకు ఇన్ పుట్ సబ్సిడీ ద్వారా రూ 10 కోట్లు,వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల ద్వారా రూ 6.50 కోట్ల లబ్ది రైతన్నలకు కల్గిందన్నారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా ద్వారా ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా ఇన్ పుట్ సబ్సిడీని అందించిందని, రాయచోటి నియోజక వర్గం లోనే 6 వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులు (ట్రాన్స్ ఫార్మర్లను) అందించి రైతుకు వెన్నుదన్నుగా అప్పటి జగన్ ప్రభుత్వం నిలిచిందని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.టమాటా రైతులను ఆదుకోవాలి...టమాట రైతుల పరిస్థితి రోజు రోజుకూ దారుణంగా మారుతోందన్నారు. టమోటా ధరలు కుప్పకూలి పోయాయన్నారు. కిలో టమోటాలు నాలుగు రూపాయలుకు,ఐదు రూపాయలుకుధరలు పడిపోవడంతో, కనీసం పంట కోసిన కూలీలు గానీ, రవాణా ఛార్జీలు కూడా రాక రైతులు తీవ్రంగానష్టపోతున్నారన్నారు. కొన్ని చోట్ల అయితే మార్కెట్ల లోనే వృథాగా పడేసి రైతులు వెళ్లి పోతున్నారన్నారు. టమాటా రైతుల పరిస్థితి, గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులకు సాయం చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపి, రైతుల తోటల వద్దనే ప్రభుత్వమే కొనుగోళ్లు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో కిలో ఉలవలు రూ 70 పలకగా,నేడు రూ 30 పలకపోవడంతో రైతులు నష్టాలు మూటకట్టు కుంటున్నారని శ్రీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# అత్యంత వైభవంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపుర ప్రారంభం

**కుటుంబ సమేతంగా పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సీఎంను స్వాగతం పలికిన దేవాదాయ మున్సిపల్ సెక్రెటరీ శైలజ, కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు**

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 11 54 నిమిషాలకు వానమామలై పీఠం 31 వ పీఠాధిపతులు మధుర కవి శ్రీరామానుజ జీయర్ స్వామి దివ్య మంగళ శాసనాలతో వేద పండితులు, రుతికులు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని 25 కళశాలలతో అభిషేకం, మూలమూర్తి హననం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైభవో పేతంగా . ఆగమశాస్త్ర ప్రకారం, మూల నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరా%శీ%శసుముహూర్తాన శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి వారికి అంకితం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్నారు. పంచకుండాయాగం జరిగిన యాగ స్థలానికి చేరుకొని మహా పూర్ణాహుతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఉత్తర గోపురం ద్వారా స్వర్ణ గోపురారానికి చేరుకున్నారు మహా సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రితో సహా పాల్గొన్న ప్రముఖులంతా పూజలు నిర్వహించారు. ఈ స్వర్ణతాపడం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ రామయ్య లతో పాటు రాష్ట్ర ప్రభుత్వ



సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, బంద్రు శోభారాణి , మఠాధిపతులు, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ స్వర్ణ విమాన గోపురం దేశంలోనే ఎత్తైనదిగా రికార్డు సృష్టించింది.50.5 అడుగుల ఎత్తు 10,759 చదరపు అడుగుల వైశాల్యం. 68 కిలోల బంగారం, 3.90 కోట్ల ఖర్చు తో స్వర్ణ గోపురం ఏర్పాటు చేయడం జరిగింది... వానమామలై మఠం 31వ పీఠాధిపతులు శ్రీరామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి..





# మానవత్వం చాటుకున్న రాష్ట్రటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి ఫిబ్రవరి,23(జన సముద్రం న్యూస్) ఆదివారం రోజు మధ్యాహ్నం రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామం అన్నంరాజు గారిపల్లె లో దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యకమానికి వెళుతున్న సమయంలో శిబ్యాల దగ్గర టాటా ఎస్ వాహనం బోల్తా పడినది చూసి ప్రసాద్ బాబు తన వాహనాన్ని నిలబెట్టి ప్రమాదం చూసి వెంటనే అంబులెన్సు కు ఫోన్ చేసి అక్కడ గాయపడిన వారందరిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులకు ఫోన్ చేసి మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# గంగమ్మ జాతర మహోత్సవ కార్యక్రమానికి ముస్తాబవుతున్న గంగమ్మ దేవత ఆలయము

**జాతర ఏర్పాట్లను పరిశీలించిన రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్**

**అమ్మవారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు ..**

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 23 ..

మార్చి 1,,2 న జరగనున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాకార మండపంతో పాటు , అమ్మవారి ఆలయంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆదివారం కావడంతో వేలాది మంది భక్తులు గంగమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. బోనాల సమర్పించి తలనీలాలు అర్పించారు. రాయచోటి డి.ఎస్.పి కృష్ణమోహన్ లక్కిరెడ్డిపల్లె సీఐ వెంకట కొండారెడ్డి , ఎస్ఐ రవీంద్రబాబులతో కలిసి జాతర ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తో కలిసి ఆలయ ప్రాంగణము ను, భారీ కెడ్లను పరిశీలించారు.వివిధ మార్గాల నుండి జాతరకు తరలివచ్చే వాహన దారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లను చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం కలిగేలా క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు డిఎస్పి తెలిపారు.మొక్కులు ఉన్న భక్తులు అమ్మవారికి చాందిని బండ్లు కట్టేవారు పోలీసుల అనుమతులు తీసుకుని పరిమిత ఎత్తు మాత్రమే ఏర్పాటు చేసుకునేలా పోలీసులు ముందస్తుగా సూచించాలని అన్నారు. ఇప్పటికే 16 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని, మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎటువంటి దొంగతనాలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాట్లు చేయాలన్నారు. ఏడాది భక్తులకు రూ.300,,100,,,10 టికెట్లను ప్రవేశపెట్టనున్నట్లు ఈవో తెలిపారు. పూజారులు అమ్మవారి దర్శనాన్ని కల్పించే విధంగా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూజారులు చెల్లు గంగరాజు, ఆలయ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## టాటా ఏస్ వాహనం బోల్తా

## 12 మందికి తీవ్ర గాయాలు, నలుగురి పరిస్థితి విషమం

### ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి

### విషమ పరిస్థితిలో ఉన్నవారికి మెరుగైన వైద్యమందిచాలని వైద్యులకు ఫోన్ చేసిన మంత్రి

రాయచోటి, ఫిబ్రవరి 23:-(జనసముద్రం న్యూస్)

రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు టాటా ఏస్ వాహనం బోల్తా పడి 12 మందికి తీవ్ర గాయాలు కాగా నలుగురు పరిస్థితి విషమంగా ఉంది.గాయపడిన వారిని టిడిపి నాయకులు మౌర్యారెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషమ పరిస్థితిలో ఉన్న వారికి అత్యవసర వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ చేసి తెలిపారు.

## మాజీ సిఎం కెసిఆర్ హయాం లో

## కట్టినదే ఎస్ ఎల్ బీసి కెనాల్ : యం.రామకృష్ణ





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 23, నల్గొండ.

మాజీ సీఎం, బిఆర్ఎస్ నాయకుడు కేసిఆర్ హయాంలో కట్టినదే ఎస్ ఎల్ బీసీ కెనాల్ అని బాలాజీ నగర్ వాస్తవ్యులు యం.రామకృష్ణ అన్నారు. అలాగే చిన్నంపేట, పీఏపల్లి మండలాలకు నీరు అందించాలనే సంకల్పంతో ఈ ఎస్ఎల్ బీసీ కెనాల్ కట్టటం జరిగిందన్నారు. కేసీఆర్ హయాం లో ఈ కెనాల్ పనులు దాదాపు 90శాతం పూర్తి కాగా ఇక 10శాతం మాత్రమే మిగిలి ఉన్నాయి అని, ఆ పనులు కూడా పూర్తి చేసి చెన్నంపేట, పీఏపల్లి మండలాల పొలాలను సస్యశ్యామలం చేస్తారని గౌరవనీయులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి నీ కోరుతున్నారని చెప్పారు. పెద్ద మనసుతో నిధులు కేటాయించి మిగతా 10శాతం పనులు కూడా పూర్తయ్యేలా అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వాలని చెన్నంపేట, పీఏపల్లి మండలాల ప్రజలు కోరుకుంటున్నారని, అలాగే ఈ కెనాల్ కు భూములిచ్చిన రైతులకు వారి ఎకౌంట్ లలో పైసలు వేయాలని రామకృష్ణ అన్నారు. కావున ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బాలాజీ నగర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## జెసి దివాకర్ రెడ్డికీ జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన పామిడి మండల టిడిపి సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 23 ( పామిడి )

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి దివాకర్ రెడ్డి  పుట్టినరోజు సందర్భంగా పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి వారి స్వగృహం నందు మండల టిడిపి నాయకులు జేసీ కి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాళ్యం రైస్ మిల్ శర్మాస్, సొరకాయల పేట వీరారెడ్డి, ఖాదర్ పేట సోమనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొనీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## జనసేన పార్టీ ప్రధాన

## కార్యదర్శి జామీర్ రోషన్ జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 23 ( పామిడి )పామిడి పట్టణంలో జనసేన పార్టీ ప్రారంభించినప్పుడు నుంచి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశాల మేరకు కష్టపడుతూ ఎప్పుడు ప్రజల్లో తిరుగుతూ లయన్ క్లబ్ సమస్త లో ఒక మెంబర్గా ఉంటూ ఎప్పుడు ప్రజల కోసం కృషి చేస్తూ ఉన్నటువంటి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి జామీర్ రోషన్ పుట్టినరోజును జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు వడ్డే రాము, జి కొట్టాల సూర్యనారాయణ,నక్కల రామాంజనేయులు, జనసేన ప్రధాన కార్యదర్శి షేక్షావలి,జానకి రాముడు, శరత్ కుమార్, ఖాజావలి, ప్రతాప్, నవీను, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ క్లాత్ బ్యాంక్ కు "దుస్తులు " వితరణ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 23,

మహాత్మాగాంధీజీ రోజుల్లో దేశ సేవ నిమిత్తం పలు ప్రాంతాలు దర్శించే సమయంలో ఒక పాఠశాలకు వెళ్లాడు.  అప్పుడు 3వ తరగతి చదువుతున్న ఒక పిల్లవాడు తాత గారు తాత గారు నీ వంటిపై చొక్కాలేదు గా (గాంధీజీ ఖద్దరు పంచె రూమా లు వల్లే వాటం ధరించే వారు )మా ఇంటికి వెళ్లి మా నాన్నను అడిగి ఒక చొక్క తెస్తా తొడుక్కుంటారా అని ఆ పిల్లా వాడు గాంధీ ని అడుగగా .. అప్పుడు ఆ గాంధీ నవ్వు తూ ... మరి నాకు ఇస్తావు సరే మీ ఊళ్ళో /ఈ దేశ%శీ%లో చాలా మంది బట్టలు లేని వాళ్ళు వున్నారు... మరి వారి అందరికి ఇస్తావా అని ఆ బాబు ను అడిగినారు అని ఆ నాటిచరిత్రలు చెపుతున్నాయి. మరి  అదే స్ఫూర్తి మాటలు ఆదర్శంగా తీసుకొని గాంధేయ సిద్ధాంతం  ప్రచారం చేస్తూ గాంధీని స్ఫూర్తి గా తీసుకొని మధిర ప్రాంతం పౌరులు సహాయ సహకారాలతో 2012లో ప్రారంభించిన మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం (అజాద్ రోడ్డు లో మధిర పట్నం లో )ప్రముఖ సామాజిక సేవకుడు మధిర ఆశామిత్ర లంకా కొండయ్య బృందం ద్వారా నిర్వహిస్తున్న ఈ పాత బట్టలు కేంద్రంనకు ఆదివారం ఉదయం పలువురుమధిర చుట్టు ప్రక్కల దాతలు తమ ఇంటిలో వాడని మిగిలిన పాత దుస్తులు మంచివి ఈ బ్యాంక్ కు కొండయ్య ద్వారా వితరణ చేసినారు. వారిలో మధిర ఆర్య వైశ్య ప్రముఖులు కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ కుటుంబ సభ్యులు కోనా సుబ్బారావు (మెయిన్ రోడ్డు కిరాణా షాప్ యజమాని)చలువాధి చిన్న కృష్ణమూర్తి, మధిర అజాద్ రోడ్డు లో కాకతీయ కమ్మజన సంఘ %శీ% సభ్యులు రైతు సోదర్లు వంకాయలపాటి నాగేశ్వరావు (బుల్లెట్ నాగేశ్వరావు) ప్రముఖ రియల్ ఎస్టేట్ నిర్వహకులు ఎన్టీఆర్ జీ ల్లా శివాపురం గ్రామ వాస్తవ్యులు  చెరుకూరి నాగార్జున రావు, దెందుకూరు రైతు కుటింభీకులు గుర్రం రాము, పాస్టర్ తడికమల్ల ఆనంద్ రావు రిటైర్డు తహసీల్దార్ మాజీ టి ఎన్ జి ఓ నాయకులు రేగళ్ల వెంకట్ నర్సయ్య, రక్తదాత కోనా జగదీష్, ఇంకా అనేక సుదూరప్రాంత దయార్థ హృదయులు రిటైర్డ్ ఆర్టీ సి కండక్టర్ ఖాదర్, ప్రముఖ ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాస్ తదితరులు కొండయ్య గృహ ప్రాంగణం లో బట్టలు తెచ్చి వాలంటీర్ల ద్వారా కొండయ్యకు అందించినారు. ఈ బట్టలను రాత్రి కాల సమయంలో ఇతర రాష్ట్రల నుండి వలస వచ్చిన మిర్చి కూలీ లుకు వారి గుడారాల వద్దకు వెళ్లి పంచనున్నట్లు కొండయ్య



వివరించినారు. ఇలా మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరు ఏదో విధంగా సాటి మనషికి సహాయపడి భగవంతు ని కృపకు పాత్రులు కాగలరని ఆయన అన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన బార్

## అసోసియేషన్ అధ్యక్షుడు స్వాముల రామిరెడ్డి

హుజూర్నగర్ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా ( జనసముద్రం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గ గరిడేపల్లి మండలం ఈతవారిగూడెం గ్రామానికి చెందిన దాసావారి మోహన్ మౌనిక పెళ్లి కి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వాముల రామిరెడ్డి ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లాయర్  బాలకృష్ణ రవికుమార్ నట్టే సత్యనారాయణ కాల్వ శ్రీనివాసరావు మీసాల అంజయ్య జక్కుల నాగేశ్వరరావు జక్కుల వీరయ్య రమేష్ శ్రీను వీరు కొట్టు సురేష్ కొట్టు ప్రశాంత్ శ్రీను నాయక్ వెంకటరెడ్డి సంధ్య మాధవి తదితరులు పాల్గొన్నారు



## 12 వ మహా పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన భక్తులు

జనసముద్రం ఫిబ్రవరి 23: డిండి :-మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన 22 మంది భక్తులు 12వ మహా పాదయాత్రగా శనివారం శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వాములవారిని దర్శించుకోవడానికి  బయలుదేరారు.ఈ సందర్భంగా వారిలో పలువురు మాట్లాడుతూ డిండి గ్రామం నుండి మొదటగా ముగ్గురితో మొదలైన ఈ పాదయాత్ర నేటికి 22 మందికి చేరుకోవడం సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ పాదయాత్రలో కాసుల ఐలేష్ చారి,కాసుల నరసింహచారి,సంగోజు మధు చారి,కాసుల వెంకటేష్ చారి (ఎలక్ట్రిషన్),కాసుల మహేష్ చారి,ముచ్చర్ల విజయ్ కుమార్,బల్మూరి వెంకటయ్య,కొంపల్లి వెంకటేష్, అవుట వెంకటయ్య,నగేష్, అవుట సీనయ్య,మల్లేష్,వంగాల విమలమ్మ, తుమ్మల రేవతమ్మ,కాసుల మేఘమాల,స్వాతి,మాధవి  తదితరులు ఉన్నారు.



## వేలాల గట్టు మల్లన్న ఆలయానికి 'నాగ పడుగ'అందజేత:

జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 23: వేలాల గట్టు మల్లన్న స్వామి ఆలయానికి (రిటైర్డ్) కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారి తిమ్మారెడ్డి-నివేదిత రెడ్డి దంపతులు 'నాగ పడగ' అందజేశారు, ఈ కార్యక్రమంలో వేలాల ఆలయ ఈవో రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భగవంతురావు, శ్రీధర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ఆదికవి వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

హైదరాబాదులో కూకట్ పల్లి ఎల్లమ్మ బండ దగ్గర ఆదికవి వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది   వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకురాలు మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ గోవిందమ్మ పాల్గొని విగ్ర హావిష్కరణ చేయడం పాల కాయలు సమర్పించడం జరి గింది . ఈ సందర్భంగా వాల్మీకి సంఘం రాష్ట్ర నాయ కురాలు బోయ గోవిందమ్మ మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు వాల్మీకి బోయలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ వాల్మీకి కులస్తులకు ఆత్మగౌరవం కోసం సహకారం అందిస్తూ విగ్రహావిష్కరణకు కృషి చేయడం జరిగింది ఆదికవి వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ నిర్వాహకులు కిషన్ గారు మరియు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నగేష్  రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల

## మేరకు ఎన్ ఎస్ యు ఐ మెంబర్షిప్ ప్రోగ్రాం.

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి23:ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వై వెంకట స్వామి ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ మెంబర్షిప్ ప్రోగ్రాం నీ విజయవంతం చేయడానికి హనుమకొండ జిల్లా లోని భీమదేవరపల్లి మండలం లో ముఖ్య మండల నాయకులుగా తాళ్ల అరవింద్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ మెంబర్షిప్ చేపివ్వడానికి ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా  విస్తృతంగా తిరిగి  విద్యార్థులతో కలిసి మెంబర్షిప్ గురించి మాట్లాడి ప్రతి ఒక్క విద్యార్థిని మెంబర్షిప్ చేసుకునే  విధంగా ప్రోత్సహించమని చెప్పడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఎన్ ఎస్ యు ఐ తరఫున సకాలంలో స్పందిస్తామని కాకతీయ యూనివర్సిటీ  ఎమ్మెస్సీ సైకాలజీ విద్యార్థి మరియు హనుమకొండ జిల్లా నాయకులు ఎర్రోళ్ల వంశీ తెలిపారు



## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డివోస్ ట్రైనింగ్ సమావేశం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈరోజు ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా డిస్టిక్ ఆఫీసర్స్ అందరు కూడా 200 మంది 200 మంది తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ మధ్య ప్రదేశ్ తెలంగాణ కర్ణాటక కేరళ నుంచి వివిధ రాష్ట్రాల నుండి అభివృద్ధి కార్యక్రమాల పరంగా సామాజిక సేవలో చేయడానికి సామాజిక సేవలు చేయడానికి కొత్త కొత్త సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఆ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు .ఈ సంవత్సరం కాలం మొత్తం నిర్వహించడానికి ఈ ట్రైనింగ్ ఉపయోగపడుతుంది తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైమండ్ కేస్ సి జి ఎఫ్ ఇ రుకుల రామకృష్ణ, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు, ఇంటర్నేషనల్ సెక్రెటరీ అడ్మినిస్ట్రేషన్ గార్లపాటి శ్రీనివాసులు, ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఆక్టివిటీస్ బోడ సాయి సూర్యప్రకాష్, ఇంటర్నేషనల్ ట్రెజరర్ సుజాత రమేష్ బాబు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల నియోజకవర్గ నాయకులు

జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వరావుపేట మండల%శీ% పెదవాగు ప్రాజెక్టు వెంపాటి సోములు దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ. కార్యక్రమంలో అశ్వరావుపేట మాజీ ఎంపీపీ శ్రీరామ్ మూర్తి. జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు. కాసాని చంద్రమోహన్. టౌన్ అధ్యక్షులు సంపూర్ణ . తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.23)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన పేరబోయిన జంగమ్మ - కీ.శే శ్రీశైలం యాదవ్ ల కుమార్తె రాణి - రాజు యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ వివాహ వేడుకలో కాసుల రఘునందన్ గౌడ్,సంజీవరావు,ఎండి.మోయిన్,కాసుల అజయ్ గౌడ్ (టోనీ),కుటుంబ సభ్యులుపేరబోయినరాములుయాదవ్,వెంకటేష్‌యాదవ్‌నూతనవధూవరులను ఆశీర్వదించారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష సిఓఇ అల్గునూర్ పరీక్షా కేంద్రంను సందర్శించిన..

### టీజీఎస్ డబ్ల్యూఆర్ అడిషనల్ సెక్రటరీ కిరణ్మయి, కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్





కరీంనగర్(జనసముద్రం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాల కొరకు మరియు 6,7,8,9 తరగతులలో ఖాళీ ఉన్న సీట్ల కొరకు TG CET(టిజిసెట్) 2025 విద్యా సంవత్సరంకు గాను ప్రవేశ పరీక్షను తేదీ:23.2.2025 నాడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాల టీజిఎస్ డబ్ల్యూఆర్ సిఓఈ అల్గునూర్ యందు ప్రవేశ పరీక్ష నిర్వహించడమైనది. ఈ పరీక్షకు 596 విద్యార్థులను కేటాయించగా 580 మంది విద్యార్థులు హాజరైనారని చీఫ్ సూపరిండెంట్ కే.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరీక్ష నిర్వహణను కిరణ్మయి అడిషనల్ సెక్రటరీ టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఐఈఎస్ హైదరాబాద్ మరియు ప్రఫుల్ దేశాయ్ అడిషనల్ కలెక్టర్ కరీంనగర్ గారు పరీక్ష కేంద్రమును సందర్శించి పరీక్ష నిర్వహణలో భాగంగా ఏర్పాట్లను సందర్శించి ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించారని సీఎస్ శ్రీనివాస్ రెడ్డిని ప్రశంసించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను అభినందించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 23

మహబూబాబాద్ జిల్లాలోరెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున ఝార?ండ్ రాష్ట్రం రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వి వి ఐ పి.వి ఐ పి నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చుకునే విధానంలో తెలంగాణ తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ సాధించారు.

# మానవత్వాన్ని చాటుకున్న పూర్వవిద్యార్థులు

### మృతుడి కుటుంబానికి మేమున్నామంటూ ముందుకు వచ్చిన జెడ్పిహెచ్ఎస్ పూర్వవిద్యార్థులు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.23) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన రొంపి లక్ష్మీనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలిసిన స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ జమీలాపేట (ఎస్ డబ్ల్యూ ఏ జె) పూర్వ విద్యార్థులు (2000-2010) మృతుడి కుటుంబానికి మేమున్నామంటూ రూ.50,000/-యాభై వేల రూపాయిలు ఆర్థిక సహాయం మరియు 75 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెట్టు ప్రభాకర్ రెడ్డి,రౌతు లక్ష్మణ్ కుమార్,నాశబోయిన సాయి,రంగోళ్ళ పరమేష్,మల్లికార్జున్ రెడ్డి,రాపోల రమేష్,నర్సింహా,బండారి కుమార్, ఎన్.రాజు ,సిహెచ్. జంగయ్య, ఎం.అంజి, తిప్రబోయిన శ్రీకాంత్, నాగరాజు,జి. రాజు, బి .శ్రీనివాస్,పసుపుల పరమేష్,వై భాస్కర్,గడ్డం నర్సింగ్ రావు, రొంపి వెంకటేష్,వి.సాయి,వై శివ,రొంపి సుధాకర్,ప్రవీణ్ కుమార్, బి. నర్సింగరావు, బి.కృష్ణ,తిప్రబోయిన మలేష్,రౌతు రాధా కృష్ణ,ప్రసాద్ బాబు,ఎం .శ్రీనివాస్ ,బండారి మహేష్,రొంపి నర్సింగ్,శివ,బండారి స్వామి,నక్కెరకంటి సుధాకర్, సిహెచ్. సత్యనారాయణ,సి.మహేష్,రొంపి రమేష్,వై.సుమన్,పి.సంతోష్,వి.వేణు కుమార్,రొంపి బాబు, రొంపి నర్సింగరావు,జి.నాగ బాలరాజు,పి.బాలరాజు,సంజీవ నాయక్,రొంపి సురేష్,గడ్డం మహేష్, గడ్డం బాలరాజ్,బండారి బాలరాజు,వై.నర్సింహా,రొంపి ఆనంద్,గడ్డం కృష్ణ,వంగూరి సురేందర్,ఎం.సురేష్,రంగోళ్ళ సురేష్,ఎం.సురేష్,సిహెచ్.మహేష్, డి.శ్రీకాంత్ నాయక్,రొంపి బిక్షపతి,పి.హరి,రొంపి భరత్,ఎస్ మహిపాల్,శ్రవణ్ కుమార్, ప్రశాంత్, ఆర్. బాలరాజు, పి.బాలరాజ్,ఎం.రమేష్,డి.రమేష్,ఆముదాల పాండు,ఆముదాల శ్రీకాంత్,చిన్నల వెంకటేష్, రొంపి బాలచందర్,కె.నవీన్ కుమార్,చిన్నల నర్సింగ్, ఎండి. అంజాద్,కె. రమేష్, రామ కృష్ణ,వి. సత్యనారాయణ,వి.శివ కుమార్,ఎస్.సందీప్,డి.నవీన్ కుమార్, డి. నరేందర్, పి. రాజు పాల్గొనడం జరిగింది.

# సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయండి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.23)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో మార్చి 1,2 తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు.ఆదివారం రోజున సిపిఎం జిల్లా క్లాసులను,బహిరంగ సభను జయప్రదం చేయాలని పిల్లాయిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాటి నుండి నేటి వరకు రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక,సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తు ప్రజల పక్షాన నికరంగా పోరాడుతుందని అన్నారు.పిలాయిపల్లి గ్రామంలో ఆనాడు భూస్వామ్య,ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా,రజాకార్లకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని,గీసేవారికి చెట్టు కావాలని,వెట్టిచాకిరి పోవాలని బక్క చిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పోరాడింది ఎర్రజెండేనని అన్నారు.నేడు పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా సిపిఎం అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు.సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులు పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక సమస్యలపై చర్చించి ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నామని,ప్రధానంగా విద్య,వైద్యం, ఉపాధితోపాటు మూసీ ప్రక్షాళన కోసం,గోదావరి జలాల సాధన కోసం,ప్రాజెక్టుల పూర్తి కోసం కూడా ఈ క్లాసులలో చర్చించి పోరాటాలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ క్లాసుల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ సభలో గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,గూడూరు బుచ్చిరెడ్డి,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,గ్రామ నాయకులు అందెల యాదగిరి,పగిళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ లకు జ్ఞాన మాల కార్యక్రమం

### ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అంబటి కనకయ్య





జనసముద్రం న్యూస్ : ఫిబ్రవరి 23 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే , డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని ఆల్ ఇండియా

అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అంబటి కనకయ్య ఆధ్వర్యంలో జరిగినది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపిటిసి 2 బోనాల వెంకటస్వామి, బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మానవ వికాస వేదిక కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు పొనగంటి రాజనర్సు, సహాయ కార్యదర్శి దాసరి రాంచందర్ లు హాజరై, మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ తరుణంలో మహనీయుల జ్ఞాన మాల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జ్యోతిరావు పూలే భారతీయులను అజ్ఞానమనే చీకటి నుండి విజ్ఞానమనే వెలుతురులోకి తీసుకురావాలంటే విద్యా విధానాన్ని అవలంబించాలని భారతీయులను విద్యావంతం చేయాలని జ్ఞాన బోధ చేసినారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ భారత రాజ్యాంగం అతిపెద్ద రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టి యావత్ ప్రపంచం కొనియాడే రీతిలో ఉంచినటువంటి మహనీయుడు ఈయన అస్పృశ్యతను అసమానతలను నిర్మూలించి నవ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు కేంద్ర, రాష్ట్ర పరిపాలన విధానాన్ని ఎలా చేయాలని దిక్సూచి ఏర్పాటు చేసిన మహనీయుడు అని సభాముఖంగా తెలియజేసినారు. ఆనంతరం బోనాల వెంకటస్వామి నల్లవెల్లి శంకర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరు నా అంబటి కనకయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్ట నర్సయ్య, మాల సంఘం అధ్యక్షులు మట్ట రాజయ్య, బి సి సంఘం నాయకులు తోట రాజ్ కుమార్, జంగాపల్లి చిన్న శ్రీనివాస్, అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి మట్ట శంకర్ అలియాస్ చిన్నరాయుడు, దాసరి శంకర్, గన్నేవరపు రాయమల్లు, ఆరెల్లి పీరయ్య కొమ్ము సమ్మయ్య, సుంకిత సదయ్య, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి.

### పిడి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 23

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్లో పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి PDSU తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో విద్య వ్యవస్థ ధ్వంసం అయిందని విమర్శించి విద్యార్థులను నమ్మించి అధికారం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల భాగోగులను మరిచిందని విమర్శించారు. గత 14 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్సు స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ బడ్జెట్లో విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించి తక్షణమే వాటి ఇంప్లిమెంటేషన్ కోసం కృషి చేయాలని కోరారు. ఒకపక్క విద్యార్థుల ఎగ్జామ్స్ బిజీలో ఉంటే మరోపక్క హాస్టల్లో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లై ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని వీటిపై సమగ్ర విచారణ జరిపి అలాగే కార్పొరేట్ కాలేజీలలో ఫీజుల కోసం ర్యాంకుల కోసం విద్యార్థులను తీవ్రమైన మనోవేదన గురి చేస్తే అవి తట్టుకోలేక విద్యార్థులు చనిపోతున్నారని తెలిపారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ కాలేజీలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకునేందుకు నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు జిల్లా కోశాధికారి మునగాల మహేష్ జిల్లా నాయకులు దిలీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.